ఆదివారం
12 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:86
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## జెఇఇ మెయిన్ తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్ (2026) తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) పేపర్-1 పరీక్షకు సంబంధించిన ప్రొవిజినల్ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను శనివారం రాత్రి విడుదల చేసింది. ఈ కీపై ఈ నెల 13వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఈ అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది 'కీ'తో పాటు అభ్యర్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఫైనల్ ర్యాంకులను ప్రకటించనుంది. ఈ ఏడాది జెఇఇ మెయిన్ తుది విడత పరీక్షలకు దాదాపు 11.23 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 11.06 లక్షల మంది పేపర్ -1 (బిఇ/బిటెక్) పరీక్ష రాయగా.. దాదాపు 55 వేల మంది పేపర్-2 (బిఆర్‌కె, బి ప్లానింగ్) పరీక్షకు హాజరయ్యారు. జెఇఇ మెయిన్ పేపర్-1 ఫలితాలను ఈ నెల 20 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఇటీవల ఎన్‌టిఎ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఇ3తో ఆర్థికంగా బలోపేతం చేస్తాం

### -టిడిపి కార్యకర్తలకు చంద్రబాబు భరోసా

### ప్రతి కులానికి రాజకీయ ప్రాతినిధ్యం



అమరావతి బ్యూరో : ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్ (ఇ3) విధానంతో టిడిపి కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో జరుగుతున్న ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కాఫీ కబుర్లు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలఆయన మాట్లాడుతూ ఇ3 వ్యవస్థను త్వరలోనే అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్సుగా టిడిపిని నిలిపేలా కార్యకర్తలు పనిచేయాలని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా అర్థమయ్యేలా ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు సూచించారుసమగ్రనీటి నిర్వహణతో భూగర్భ జలాలు పెంచడంతో పాటు ప్రాజెక్టుల్లో నీటిని నింపామని, మే 15వ తేదినే పంటలకు నీళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతీ కులానికి రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పిస్తామన్నారు. నీతి నిజాయితీగా ఉంటేనే విలువగల రాజకీయాలు చేయగలుగుతామని అన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలు చేయాలని, కానీ జీవనోపాధిగా రాజకీయాలను ఎంచుకోకూడదన్నారు. జరుగుతున్న పరిణామాలను, ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలను 9 సార్లు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను తగ్గిస్తోందని, ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తున్నామని, బిసిలకు రూ.20వేలు ప్రభుత్వం తరపున ఇస్తున్నామని వెల్లడించారు. పిఎం కుసుమ్ కింద 2కిలో వాట్ల వరకూ సబ్సిడీ వర్తిస్తుందన్నారు. నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటంతో రాష్ట్రాన్ని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్వాంటం కంప్యూటర్ పెట్టాలని మనం అనుకుంటే ఆ కంప్యూటర్లు తయారు చేసేందుకు సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. ఈ నెల 14వ తేదిన క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కార్యకర్తలు, ప్రజల నుంచి చంద్రబాబు వినతులు స్వీకరించారు. మావిగన్‌కు అమరా వతి సరైన సమాధామాజీ ముఖ్యమంత్రి వైఎస్

వివరాలు2లో..

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఫూలే

### నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు ఫూలే అని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము కొనియా డారు. ఫూలే 200 వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలోని పార్లమెంట్ కాంప్లెక్స్లో ఉన్న ప్రేరణా స్థల్ ఫూలే విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రపతి సేవలను కొనియాడారు. సా మాజిక అడ్డంకులను తొలగిచేందుకు ఫూలే కృషి చేశారని పేర్కొన్నారు.మహిళా విద్య కోసం, అణగారిన వర్గాల కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. కుల వివక్షను రూపుమాపడానికి, అందరికీ విద్య అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారని శ్లాఘించారు. నివాళి అర్పించిన వారిలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృ ష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘవాల్, జేపీ నడ్డా తదితరులు ఉన్నారు.తర్వాత, కొద్దిసేపటికి లోక్సభ ప్రతిపక్ష నాయకుడు

వివరాలు2లో..

# శాంతి చర్చల్లో పేలిన షరతులు!


### ఇతర దేశాల్లో స్తంభించిన తమ నిధులు క్లియర్ చేయాలని ఇరాన్ హుకుం
### కేవలం ఖతర్‌లో నిలిచిన 6 బిలియన్ డాలర్ల విడుదలకు సిద్ధమన్న అమెరికా
### ఇరు దేశాల మధ్య కుదరని ఏకాభిప్రాయం



ఇస్లామాబాద్, ఏప్రిల్ 11: పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని సెరెనా హోటల్ వేది కగా శనివారం అమెరికా - ఇరాన్ మధ్య పాకిస్థాన్ మధ్యవర్తిగా శాంతి చర్చలు జరిగినా ఫలి తం తేలలేదు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని, అమెరికాతోపాటు ఇతర దేశాల్లో స్తంభించిన తమ నిధులను బేషరతుగా విడుదల చేయాలని ఇరాన్ బృందం కోరింది. అయి తే ఖతార్‌లో స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను మాత్రమే విడుదల చేసేందుకు అమెరికన్ బృందం అంగీకరించింది.ఇరాన్ అందుకు అంగీకరించలేదు. ఒక్క ఖతార్ నుంచే కాక, అన్ని దేశాల్లోనూ నిలిచిన నిధులన్నీ విడుదల చేయాలని ఇరాన్ పట్టుబడినట్లు తెలిసింది. దీంతో చేసేదేం లేక చర్చలను మరో రోజుకు చర్చలు పొడిగించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు, ముందస్తు షరతుల కారణంగా భేటీ సుమారు ఐదు గంటలు ఆలస్యమైంది. ఇరుదేశాల మధ్య సంధానకర్తగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యవహరించారురెండు దేశాల ప్రతినిధులతో విడివిడిగా భేటీ అయ్యా రు. ఇరాన్ తరపున పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, పలువురు సైనిక, ఆర్థిక రం గ ప్రతినిధులు, అమెరికా తరపున దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రభుత్వ ప్రతినిధులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్కాఫ్ హాజరయ్యారు. అమెరికా రెండు ముందస్తు షరతులను అంగీకరిస్తేనే చర్చలు ప్రారంభిస్తామని ఇరాన్ బృందం చర్చలకు ముందే తెగేసి చెప్పిందిహెజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలని ఇరాన్ కోరుతున్నది. ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్నా ఇజ్రాయెల్ ఎప్పటిలాగే లెబనాన్‌పై దాడులు కొనసాగించింది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కూ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నది. ఇరు దేశాల డిమాండ్లు శాంతి చర్చల్లో ఎంతవరకు చర్చకు వస్తాయి.. ఎంతవరకు నెరవేర తాయనేది ఉత్కంఠ రేపుతున్నది.ఇతర దేశాధినేతల చొరవసౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని లెబనాన్‌కూ వర్తింపజేయాలని అమెరికాను కోరారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ ఫోన్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో సంభాషించారు. హోర్ముజ్ జల సంధి తెరిపించాలని, కాల్పుల విరమణను గౌరవించాలని

వివరాలు2లో..

# మహారాష్ట్రలో 4.7 తీవ్రతతో భూకంపం



ముంబయి : మహారాష్ట్ర హింగోలి జిల్లా మరత్వాడా ప్రాంతంలో శనివారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.7 తీవ్రత నమోదైంది. హింగోలి జిల్లాలో కొన్ని ప్రాంతాలతోపాటు, పొరుగున ఉన్న నాందేడ్, పర్భణి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు సంభవించాయని అధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టానికి సంబంధించిన సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై హింగోలి కలెక్టర్ రాహుల్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. 'పాంగ్రా షిండే గ్రామంలో కొన్ని ఇళ్లకు, కమ్యూనిటి హాల్స్‌కు భూప్రకంపనల వల్ల పగుళ్లు ఏర్పాడ్డాయి. నష్టాన్ని అంచనా వేయడానికి మా బృందాలు సంఘటనా స్థలానికి బయలుదేరాయి' అని అన్నారు.కాగా, ఈరోజు ఉదయం 8.45 గంటలకు సంభవించిన భూకంప తీవ్రత 4.7గా నమోదైందని నేషనల్

# ధనిక, పేద దేశాల మధ్య పెరుగుతున్న అంతరం

### -- ఇరాన్ యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చీకట్లోకి
### -- ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి



న్యూయార్క్ : ధనిక, పేద దేశాల మధ్య అంతరం మరింతగా పెరుగుపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. గత సంవత్సరం అనేక దేశాలు అంగీకరించిన తీర్మానాలు అమలుకాలేదని, ముఖ్యంగా ప్రధాన ప్రపంచ ఆర్థిక సంస్థలను సంస్కరించడం, బలోపేతం వంటివి నెరవేరని వాగ్దానాలుగా మిగిలిపోయాయని ఈ నివేదిక పేర్కొంది. న్యూయార్క్‌లోని యుఎన్ కార్యాలయంలో శని వారం ఆ మేరకు రూపొందించిన నివేదికను విడుదల చేశారు. గత జూన్‌లో స్పెయిన్‌లోని సెవిల్లేలో ఆమోదించిన 2030 నాటికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, అంతరాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ప్రణాళికను అంచనా వేస్తూ ఈ నివేదిక విడుదల చేశారు. ట్రంప్ విధించిన సుంకాలు అభివృద్ధి చెందు తున్న దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని నివేదిక పేర్కొంది. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల నుండి ఎగుమతులపై సగటు సుంకాలు 2025లో 9 శాతం నుండి 28

వివరాలు2లో..

## ఆర్టెమిస్, విజయవంతం

### తదుపరి మా టార్గెట్ అంగారకుడు : ట్రంప్



2లో

### ఉత్తరాంధ్ర ట్రావెల్ హబ్‌గా

# భోగాపురం విమానాశ్రయం




విజయనగరం : శ్రీకాకుళం, విజయన గరం, విశాఖపట్నం జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉన్న భోగాపురం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ స్థాయిలో ట్రావెల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. దీనికి సంబంధించి అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ప్రస్తుత విమానాశ్రయాన్ని పూర్తి స్థాయి డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌గా మారుస్తుండటంతో ప్రస్తుతం అన్ని రాకపోకలు భోగాపురం

వివరాలు2లో..

## ఇ3తో ఆర్థికంగా బలోపేతం చేస్తాం

మొదటి పేజి తరువాయి

జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన 'మావిగన్' విమర్శలకు రాజధాని అమరావతి సరైన సమాధానం ఇస్తుందని సిఎం చంద్రబాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో తనను కలిసిన మీడియాతో కొంతసేపు ఆయన మాట్లాడారు. అమరావతి అభివృద్ధే వైసిపి నేతలకు పూర్తిస్థాయి కౌంటర్ ఇస్తుందన్నారు. అభివృద్ధి అనేది ఆగదని, హైదరాబాద్, బెంగుళూరు నిరంతరం పెరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఆదాయంలో 70శాతం హైదరాబాద్ నుంచి వస్తుందన్నారు. అమరావతి కూడా హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. . అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని అన్నారు. రాజధానిలో 5వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. ఎకరం ఇప్పుడున్న ధర ప్రకారం రూ.10కోట్ల వరకు ఉందని, ఈ చొప్పున రూ.50వేల కోట్లు వస్తాయని, భవిష్యత్‌లో ఎకర రూ.20కోట్లు చొప్పున భూమి విలువ లక్ష కోట్లు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఫూలే

మొదటి పేజి తరువాయి

రాహుల్ గాం ధీ కూడా ప్రేరణ స్థల్ వద్దకు వచ్చారు. ఫూలే విగ్రహానికి నివాళి అర్పించారు. సమా నత్వం, సామాజిక న్యాయం కోసం ఫూలే జీ వితాంతం పోరాడారని ఆయన ఫూలే సేవలను గుర్తుచేసుకున్నారు. పేదల హక్కుల రక్షణ కోసం, వివక్షపై పోరాటం కోసం ఫూలే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. మోదీ, రాహుల్ మాటామంతి!ప్రధానమంత్రి నరేంద్రమోదీ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కాసేపు ముచ్చటించారు. రాజకీయ వేదికలపై ఆరోపణలు, విమర్శలతో ఒకరిపై ఒకరు విరుచు పడే వీరిద్దరి ఈ సంభాషణ ఏంటనేది ఆసక్తికరంగా మారింది. శనివారం జ్యోతిబా ఫూలే 200వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలోని ఉన్న ప్రేరణా స్థల్‌లోని ఫూలే విగ్రహానికి వారు నివాళులర్పించారు.అనంతరం ప్రధాని అందరికీ నమస్కరిస్తూ ముందుకు నడిచారు. తిరిగి వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ఏదో అన్నా రు. అనంతరం రాహుల్ గాంధీ కూడా అవునన్నట్లు తలుపుతూ ప్రధానికి వివరణ ఇచ్చా రు. వీరిద్దరి మధ్య సంభాషణ కొద్దిసేపే జరిగినప్పటికీ సోషల్ మీడియాలో అది వైరల్‌గా మారింది.

## మహారాష్ట్రలో 4.7 తీవ్రతతో భూకంపం

మొదటి పేజి తరువాయి

సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సిఎస్) వెల్లడించిందని నాందేడ్ అధికారులు తెలిపారు. అలాగే హింగోలి జిల్లాలోని వాస్మత్ తాలుకాలో షిర్లి గ్రామంలో భూకంప కేంద్రం భూమికి పది కిలోమీటర్ల లోతులో ఉందని అధికారులు పేర్కొన్నారు. హింగేలి పొరుగున ఉన్న నాందేడ్ నగరం, గ్రామీణ ప్రాంతాలు, అర్ధాపూర్, హద్గావ్, హిమాయత్‌నగర్ తాలూకాలు, పర్భణి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు సంభవించాయని అధికారులు తెలిపారు. అయితే భూకంపం సంభవించిన ప్రాంతాల్లోని పౌరులు ప్రశాంతంగా ఉండాలని, నియమాలను పాటించాలని స్థానిక అధికారులు కోరారు. ముందు జాగ్రత్తగా నాందేడ్, పర్భణిలో అత్యవసర ప్రతిస్పందనా బృందాలు అక్కిడికి చేరుకున్నాయి. అలాగే రేకుల కప్పులున్న ఇళ్లల్లో నివసించే ప్రజలు.. రేకులపై ఉంచిన బరువైన రాళ్లను తొలగించి.. వాటికి బదులుగా బోల్టులతో షీట్లను బిగించుకోవాలని అధికారులు సూచించారు. భూ ప్రకంపనలు సంభవించినా, లేదా అసాధారణ శబ్దాలు వినిపించినా వెంటనే బహిరంగ ప్రదేశాలకు వెళ్లి అత్యవసర హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి పరిపాలనా యంత్రాంగానికి తెలియాలని నాందేడ్ జిల్లా యంత్రాంగం ప్రజలకు సూచించింది.

## ధనిక, పేద దేశాల మధ్య పెరుగుతున్న అంతరం

మొదటి పేజి తరువాయి

శాతంకి పెరిగాయని, చైనా మినహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు, సగటు సుంకాలు 2శాతం నుండి 19శాతంకి పెరిగాయని నివేదిక తెలిపింది.నివేదిక విడుదల సందర్భంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల అండర్ సెక్రటరీ జనరల్ లీ జున్‌హువా మాట్లాడుతూ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిధులు ఆకర్షించడంలో ఎదురయ్యే ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని తెలిపారు. "ఇది అంతర్జాతీయ సహకారానికి అత్యంత ప్రమాదకరమైన సమయం, ఎందుకంటే భౌగోళిక రాజకీయ , ఆర్థిక సంబంధాలు, ఆర్థిక విధానాలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి" అని ఆయన అన్నారు. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా మాట్లాడుతూ, ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత చీకటిమయం చేసిందన్నారు. 2025లో 25 పేద దేశాలకు ధనిక నుండి మొత్తం 23 శాతం క్షీణతకు దారితీసిందని, ఇది రికార్డు స్థాయిలో అతిపెద్ద తగ్గింపు అని లీ జున్‌హువా చెప్పారు. ముఖ్యంగా అమెరికా 59 శాతం నిధులను నిలిపేసిందని తెలిపారు.

## ఆర్టెమిస్, విజయవంతం

వాషింగ్టన్, ఏప్రిల్ 11: భూమి నుంచి అత్యంత దూరం ప్రయాణించిన మానవసహిత అంతరిక్ష యాత్ర ఆర్టెమిస్ విజయ వంత మైంది. శనివారం ఉదయం వ్యోమగాములు ప్రయాణించిన ఆర్టెమిస్ తిరిగి భూ మికి చేరుకుంది. కాలిఫోర్ని యా సమీపంలోని పసిఫిక్ మహాసముద్రం శాన్ డి యాగో తీరంలో వ్యోమగాములు ఒరాయన్ క్యాప్సుల్‌లో చరిత్ర సృష్టించారనాసా వ్యోమగాములకు స్వా గతం పలుకుతూ ఎక్స్‌లో పోస్టు చేసింది. వ్యోమగాములకు స్వాగతం, సురక్షితంగా భూమిని చేరుకున్నారు. దీంతో చరిత్రాత్మక మిషన్ విజయవంతమైందని తెలిపింది. ఏప్రిల్ 1న అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఆర్టెమిస్ ను ప్రయోగించింది. ఇందులో వ్యోమగాములు రీడ్ వైస్ మాన్, విక్టర్ గ్లోవ ర్, క్రిస్టినా కోచ్, కెనడాకు చెందిన జెరెమీ హాన్సన్‌లు పాల్గొన్నారుఇప్పటివరకు మానవులు వెళ్లలేని 4,06, 771 కిలోమీటర్ల దూరం వ్యోమ గాములు ప్రయాణించారు.

# శాంతి చర్చల్లో పేలిన షరతులు!

మొదటి పేజి తరువాయి

ఆయన కోరారు.హోర్ముజ్ వద్ద హైడ్రామా ఒకవైపు ఇస్లామాబాద్‌లో ఇరాన్ అమెరికా మధ్య శాంతి చర్చలు సాగుతున్న వేళ హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తలు చోటుచేసుకున్నాయి. అమెరికాకు చెందిన రెండు (గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు) యుద్ధ నౌకలు జలమార్గాన్ని దాటినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. దీనిపై ఇరాన్ వాదన భిన్నం గా ఉంది. కేవలం ఒక యుద్ధ నౌక మాత్రమే జలసంధి వైపు వచ్చిందని, తాము హెచ్చరికలు జారీచేయడంతో నౌక వెనుదిరిగిందని ఇరాన్ సైన్యం చెబుతున్నది.అంతే సంగతులు: ట్రంఎచర్చలు ఏ దిశగా సాగుతాయనేది తామిప్పుడే చెప్పలేమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందనేది తమకు ఒక అం చనా ఉందని పేర్కొన్నారు. ఒకవేళ దౌత్యపరమైన చర్చలు విఫలమైతే తమ విధానాన్ని పూర్తిగా మార్చుకుంటామని, ఇక ఇరాన్‌ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. నౌకల నుంచి ఇరాన్ ట్రాన్సిట్ ఫీజు వసూలు చేసేందుకు అనుమతించబోమని స్పష్టంచేశారుఎవరి సాయం లేకుండానే తాము జలసంధిని తెరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,

తద్వారా చైనా, జపా న్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, జర్మనీ వంటి అనేక దేశాలకు మేలు చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కం టే అమెరికాలోనే ఎక్కువ చమురు నిల్వలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద ఖాళీ చమురు ట్యాంకర్లన్నీ అమెరికా తీరాల వైపు వస్తున్నాయని పేర్కొన్నారు. తమ దేశం నుంచి నాణ్యమైన చమురు, ఎల్పీజీ ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారుపట్టు విడుపుల్లేవ్ చర్చల ద్వారా హోర్ముజ్ జలసంధి సత్వరం తెరుచుకుంటుందని అమెరికా భావించినట్లు కనిపిస్తున్నది. ఇరాన్‌లోని యురేనియం నిల్వలను అప్పగించాలని, క్షిపణి పరీక్షలను నిలిపివేయాలని అమెరికా కోరుతున్నది. అలాగే, ఇరాన్ జైళ్లలో మగ్గుతున్న అమెరికన్ పౌరులను విడుదల చేయాలని ఒత్తిడి తెస్తున్నదిలెబనాన్ వివాదానికి, ఈ చర్చలకు సంబం ధం లేదని అమెరికా, ఇజ్రాయెల్ భావిస్తున్నాయి. ఇరాన్ పది ప్రతిపాదనలకు, అమెరికా ప్రతిపాదించిన 15 అంశాలకు ఎక్కడా పొంతన లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధిపై తమ కు పూర్తి అధికారం ఉండాలని, రవాణా రుసుము వసూలు చేసే హక్కు కావాలని ఇరాన్ కోరుతున్నది.

## గ్రామ విలేజ్ సర్వేయర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

**సంఖ్యలోనూ, సేవలోనూ అగ్రగామి**
**ముఖాముఖి కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరిస్తాం**
**విలేజ్ సర్వేయర్ల సేవలు అమోఘం**
**జాతీయ సర్వే దినోత్సవ కార్యక్రమంలో**
**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం రాష్ట్రంలో విలేజ్ సర్వేయర్ వ్యవస్థను తీసుకురావడం వల్ల భూ సర్వే రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, నేడు దేశంలోనే 'బెస్ట్ సర్వే డిపార్ట్‌మెంట్'గా మన రాష్ట్రం గుర్తింపు పొందిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. నాడు అనేక ప్రతిఘటనలు, సందేహాల మధ్య పురుడుపోసుకున్న ఈ వ్యవస్థ, నేడు రైతులకు అత్యంత చేరువగా ఉంటూ భూ సమస్యల పరిష్కారంలో కీలక భూమిక పోషిస్తోందని ఆయన కొనియాడారు. ఒకప్పుడు మండల సర్వేయర్లు 125 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పనిచేస్తూ, సిబ్బంది కొరతతో రైతులను ఏళ్ల తరబడి నిరీక్షింపజేసే పరిస్థితి ఉండేదని ఆయన గుర్తు చేశారు. ఈ దుస్థితిని మార్చేందుకు, 12,000 మంది విలేజ్ సర్వేయర్ల పోస్టుల ప్రతిపాదనను తీసుకువచ్చినప్పుడు తీవ్ర వ్యతిరేకత ఎదురైందని వివరించారు. కొత్త పోస్టుల అవసరం లేదని ఇతర శాఖలు భావించినప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను, రవాణా ఖర్చులను, కాలయాపనను గణాంకాలతో సహా వివరించి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఒప్పించినట్లు కలెక్టర్ గుర్తుచేశారు.శుక్రవారం స్థానిక పశు పతినాథ స్వామి కళ్యాణ మండపంలో జాతీయ సర్వే దినోత్సవ వేడుకలు సర్వే శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఖ్యలోనూ, సేవలోనూ అగ్రగామిగతంలో కేవలం 1200 మంది ఉన్న సర్వే సిబ్బందిని 12,000 కు పెంచి, ప్రతి గ్రామానికి ఒక సర్వేయర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. సర్వే శాఖ అంటే ఒక చిన్నచూపు ఉండేదని, కానీ నేడు క్షేత్రస్థాయిలో విలేజ్ సర్వేయర్ల పనితీరు చూసి అన్ని శాఖల అధికారులు విలేజ్ సర్వేయర్ వ్యవస్థే అత్యుత్తమమైనదని ప్రశంసిస్తున్నారన్నారు. నాటి నా ఆలోచనను, నమ్మకాన్ని సర్వేయర్లు నిజం చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియపై కొన్ని శక్తులు అపోహలు సృష్టించినా, సర్వేయర్లు మొక్కవోని దీక్షతో పని చేస్తున్నారని అభినందించారు. గతంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉండే సర్వే దరఖాస్తులు (దీవఎశీఅనాూూ), నేడు సర్వేయర్లు అందుబాటులో ఉండటం వల్ల త్వరితగతిన పరిష్కారమవుతున్నాయని, రైతులకు ఇది ఎంతో ఊరటనిస్తోందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వం తలపెట్టే ఏ కార్యక్రమానికైనా ముందుగా గుర్తుచ్చేది సర్వేయర్లే అని, అంతలా నమ్మకాన్ని పొందగలిగారని అన్నారు. ఇదే నమ్మకంతో కొనసాగిస్తే, రాష్ట్రస్థాయిలో చేపట్టే సర్వేలో మన్యం జిల్లా ఫస్ట్ రావడం తథ్యమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో గ్రామ సర్వేయర్లకు ఉండే సమస్యలు వివరించారని, వాటిపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, సాధ్యసాధ్యాలను బట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాకారులకు సర్టిఫికేట్లను కలెక్టర్ జేసీ, డీఆర్ఓ, సబ్ కలెక్టర్ తో కలిసి అందజేశారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో చేపట్టిన రీసర్వేలో గ్రామ సర్వేయర్లు నిబద్ధతతో పనిచేయడం వలన మన్యం జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. ఫేజ్-3 లో రికార్డు సాధించామని, మొత్తం 43 గ్రామాలకు గాను, ఇప్పటివరకు19 డీ.ఎల్.ఆర్లను సమర్పించి మన జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఫేజ్-4 లో కూడా 83 గ్రామాలలో 81 గ్రామాల్లో విజయవంతంగా పూర్తి చేయబడ్డాయని కితాబిచ్చారు. పర్సెంటేజీ పరంగా చూస్తే ఫేజ్-4 లో కూడా మన జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. ఈ విజయం కేవలం ఒకరిది కాదు. గత కొన్ని రోజులుగా అహర్నిశలు శ్రమించిన సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది మరియు మహిళా ఉద్యోగులందరి కృషికి దక్కిన గౌరవం. ఆటపాటలతో, ఉత్సాహంగా సాగిన ఈ వేడుకలు మనందరి ఆత్మీయ కలయికకు నిదర్శనమన్నారు. నిబంధనల ప్రకారం పని చేస్తూ, సమస్యలను పరిష్కరించుకుంటూ రాబోయే రీ-సర్వే కార్యక్రమాల్లో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొని జిల్లాను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి ఎం.శ్రీనివాస రావు, మండల, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అనుమతులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**డోలి రోడ్ల పనులను సత్వరమే పూర్తి చేయాలి**
**20లోగా బిల్లులన్నీ ఆన్ లైన్ నందు నమోదు కావాలి**
**జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు సాధించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదేళ్లుగా అనేక పనులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని, అటవీ భూములకు బదులుగా కేటాయించాల్సిన ప్రత్యామ్నాయ భూముల విషయంలో రెవెన్యూ మరియు అటవీ శాఖల మధ్య సమన్వయం చేసుకొని ముందుకువెళ్లాలని అభిప్రాయ పడ్డారు. అటవీ అనుమతుల కోసం పంపే ప్రతిపాదనలు ఖచ్చితమైన ఫార్మాట్‌లో ఉండాలని, అసంపూర్తిగా ఉన్న నివేదికలను ఉపేక్షించబోమని జేసీ హెచ్చరించారు. జూనియర్ ఇంజినీరింగ్ అధికారులు నివేదికలు సరిగా ఇవ్వకపోతే, ఉన్నతాధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సరిచేయాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ అభ్యంతరాలను వెంటనే నివృత్తి చేయాలని, సంబంధిత ఫైళ్లను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.ప్రగతిలో ఉన్న వివిధ పథకాల నిర్మాణాలకు చెందిన బిల్లులను ఈ నెల 20లోగా ఆన్ లైన్ నందు నమోదు చేయాలని అన్నారు. డోలీ రోడ్లన్నీ సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేసారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి జి.ఏ.పీ.ప్రసూన, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనకదుర్గ, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్. మన్మధరావు, జిల్లా మత్స్య శాఖాధికారి టి.సంతోష్ కుమార్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్ర ట్రావెల్ హబ్ గా భోగాపురం విమానాశ్రయం

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయం నుంచే జరిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తొలుత దీనిని కార్గో రవాణాకు వినియోగించాలని ప్రతిపాదించినప్పటికీ నగరాలు పూర్తిస్థాయిలో విస్తరించడం మూడు జిల్లాలకు ఇది కేంద్రం కావడం తో పెద్ద సంఖ్యలో ట్రావెలర్స్ రాకపోకలు సాగిస్తారని అంచనా వేస్తున్నారు. ఏటా ఆరు మిలియన్ల మంది ప్రయాణికులు ఈ ఎయిర్పోర్ట్ ద్వారా రాకపోకలు సాగిస్తారని అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ఎయిర్పోర్టును తీర్చిదిద్దుతున్నారు. జులై, ఆగస్టులలో తేదీలు ఖరారైన వేళ ప్రధాని మోడి చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదనలో భాగంగా రోడ్డు రవాణాను మరింత మెరుగుపరిచే దిశగా మూడు జిల్లాలకు యాక్సిసబిలిటీ కల్పిస్తూ రహదారులను అనుసంధానం చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్ హెచ్ 16 కు అనుసంధానం చేస్తూ పలుచోట్ల వంతెనలు నిర్మిస్తున్నారు .ఈ పనులన్నీ జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ధారించుకున్నారు. ఏ జిల్లా నుంచి అయినా ఎయిర్పోర్టుకు గంట వ్యవధిలోపు చేరుకునే రీతిన రహదారులను అభివఅద్ధి చేయాలని సంకల్పంతో ఆయా జిల్లాల కలెక్టర్లు సమీక్షలు నిర్వహిస్తూ దీనిపై కార్యాచరణ రూపొందించారు. మొత్తం మీద ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రజలకు ఇది ట్రావెల్ హబ్ గా తయారు కానుంది.

## జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరో ఏడాది పొడిగింపు

**ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 11 : జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం తీపి కబురు అందించిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కోసం అమలు చేస్తున్న 'వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్' (జీనూ) ను మరో ఏడాది పాటు, అంటే 2026-27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ?ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి శుక్రవారం 43 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ?ఈ నెల 1వ తేదీ (ఏప్రిల్ 2026) నుండి వచ్చే ఏడాది మార్చి 31, 2027 వరకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన అక్రిడేటెడ్ జర్నలిస్టులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, వెటరన్ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ ఆరోగ్య భరోసా లభిస్తుందని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (జునూ) తరహాలోనే, ఎంపానల్డ్ చేయబడిన అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలు పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సలతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన వందలాది థెరపీలు ఈ పథకం కింద కవర్ చేయబడతాయని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2015లో (జీఓ ఎంఎస్ సంఖ్య 12 ద్వారా) ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, అప్పటి నుండి జర్నలిస్టుల విన్నపాల మేరకు ప్రభుత్వం ప్రతి ఏటా ఈ పథకాన్ని పొడిగిస్తూ వస్తోందని గుర్తుచేశారు. తాజాగా సాధారణ పరిపాలన శాఖ (×ధ్రూ=) విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, తక్షణమే ఈ పొడిగింపు ఉత్తర్వులను జారీ చేసిందని కలెక్టర్ వివరించారఈ ఉత్తర్వుల ప్రకారం, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈఓను మరియు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులను ప్రభుత్వం ఆదేశించిందన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**గిరిజన పీజీఆర్ఎస్ కు 7 వినతులు**
**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, గిరిజన ప్రాంతాల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా ఐటీడీఏ పనిచేస్తుందని పార్వతీపురం ఐటీడీఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలోని గిరిమిత్ర హాల్‌లో నిర్వహించిన గిరిజన సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని ఏడుగురు గిరిజనుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా రహదారులు, సామాజిక ఆరోగ్య సిబ్బంది, రుణాలు మంజూరు కోరుతూ దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా పి.ఓ మాట్లాడుతూ.. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు స్వయంగా సందర్శించి చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంలో అలసత్వం వహించకూడదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలనా అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏఐకేఎస్
## 90వ ఆవిర్భావ దినోత్సవం

**జిల్లా కమిటీ సభ్యుడు --- డి సింహాద్రి**



ప్రజాస్వామ్యం /గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామంలో ఏ ఐ కె కేస్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు డి.సింహాద్రి ఆధ్వర్యంలో ఏ.ఐ.కే.ఎస్ రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుక శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జెండా ఆవిష్కరణ జరిగింది . రైతుల హక్కుల కోసం,ఈ రైతు సంఘం ఏర్పడిందని, రైతు అభివృద్ధి కోసం నిరంతరం ఈ సంఘం పోరాడుతున్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డిదారిన రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడం వలన రైతులు నష్టపోతున్నారని దీనికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో కౌడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, రైతులు పి.త్రినాథ్, సాసబిల్లి అచ్చన్న, దాసరి మహేష్ , గొర్ల బంగారు నాయుడు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి మావిగన్ దిక్సూచి

**మాజీ ఎమ్మెల్యే - బొత్స అప్పలనరసయ్య**



న్యూస్ టైమ్స్ / గజపతినగరం:
మావిగన్ (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ) ప్రతిపాదనతో రాజధాని త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో మావిగన్ దిక్సూచిలా పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బొత్స మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాలు అయినా పూర్తవుతుందో లేదో తెలియని అమరావతికి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం వృధా అని, అటువంటి రాజధాని వల్ల రాష్ట్ర ప్రజలపై ఆర్థికంగా పెను భారం పడుతుందని మాజీ ఎమ్మెల్యే బొత్స అన్నారు. రెండు సంవత్సరాల లోపే మూడు లక్షల 30 వేల కోట్లు అప్పులు చేసి చంద్రబాబు ఏమి అభివృద్ధి చేశారని బొత్స ప్రశ్నించారు. రెండు లక్షల కోట్లతో అమరావతి రాజధాని పూర్తయ్యేది ఎప్పుడు అని సూటిగా ప్రశ్నించారు. అదే మావిగన్ ప్రాంతానికి 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే అద్భుతమైన రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని బొత్స అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ కంటే, ముంబాయి శరవేగంగా అభివృద్ధి చెందడానికి అక్కడ ఉన్న సముద్ర తీర ప్రాంతం, పోర్టులే కారణమన్నారు. అదేవిధంగా మావిగన్ ప్రాంతంలో కూడా పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్ల కనెక్టివిటీ , రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు ఉండడంతో ఆ ప్రాంతం కూడా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని బొత్స అన్నారు . అమరావతిలో తమ కులానికి చెందిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే చంద్రబాబు ఆరాటమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తరాంధ్రకుఎంతో ద్రోహం చేశారని అప్పలనరసయ్య విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ఉత్తరాంధ్ర ప్రాంతానికి చంద్రబాబు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో సంపదను దోచుకోవడం తప్ప ఈ ప్రాంతాన్ని బాబు అభివృద్ధి చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కింజరాపు అచ్చంనాయుడుకు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు, స్థాయి లేదని అన్నారు. నాడు అధికార దాహంతోనే టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోనికి వచ్చాడన్నారు. ఆ పన్నాగంలో అచ్చన్న కూడా భాగస్వామ్యుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ



హయాంలో శ్రీకాకుళం జిల్లాలో ఎటువంటి అభివృద్ధి జరిగిందో చెప్పాలని అచ్చం నాయుడును మాజీ ఎమ్మెల్యే బొత్స ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ హయాంలోనే శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలోని మూలాపేట( భావనపాడు పోర్ట్) గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కి సంబంధించి 70 శాతం పనులు పూర్తయ్యాయని ,టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన 30 శాతము పనులకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని బొత్స అన్నారు . నియోజవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధిని పక్కన పెట్టారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని నమ్మించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇప్పుడు ఆ ఉసే ఎత్తడం లేదన్నారు. అక్కడ కార్మికులకు బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు పనులు తప్ప, మరో అభివృద్ధి చేయడం లేదన్నారు. ఆ పనులు కూడా తమ బంధువులకు కట్ట పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కరణం ఆదినారాయణ, జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బెల్లాన త్రినాధరావు, కర్రీ రామ నాయుడు, మాజీ ఎంపీటీసీ రామునాయుడు, కర్రీ లక్ష్మణ, పైడపు నాయుడు, తదితరులు పాల్గొన్నారు

### గొప్ప సంఘసంస్కర్త
## మహాత్మ జ్యోతిరావు పూలే



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ఆన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భీమిలి మార్కెట్ కమిటీ ఎదురు గా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ అంబేద్కర్ వాది గోడి నాగేశ్వరరావు, ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇరువురు వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అలాగే అంటరానితనం కుల వ్యవస్థ పై దీర్ఘకాలం పోరాటం చేశారన్నారు. బీసీల అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848 లో పూణే నగరంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని, అది చరిత్రలో విప్లవాత్మక ఘట్టమని అన్నారు. సావిత్రిబాయి పూలేను ప్రోత్సహించి మురికివాడలో నివసించే దళిత మహిళలకు విద్యను అందించేలా ప్రోత్సహించారని అంతటి మహనీయుడు అయినందున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలేను గురువుగా భావించారని తదనంతరం అతని ఆశయాలతో బిఆర్ అంబేద్కర్ ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోని సన్నిబాబు, మద్దెల తీన్ మూర్తి, బోని కొండబాబు, బంకపల్లి కొండబాబు, తెరుకోటి లక్ష్మి, కోరాడ కృష్ణవేణి, భోగ గౌరీ, పి. వరలక్ష్మి, అర్.రమ్య పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బాపూలే కి జెడ్పీ చైర్పర్సన్ ఘన నివాళి..





విజయనగరం : (ప్రజాస్వామ్యం)మహాత్మా జ్యోతిరావు బాపూలే జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ వద్ద గల మహనీయులు జ్యోతి రావు బాపులే, సావిత్రి బాయి బాపులే విగ్రహాలకి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనువాసరావు (చిన్న శ్రీను)..ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..సమాజంలో కుల వివక్ష దురాచారాన్ని రూపుమాపిన గొప్ప సంఘ సంస్కర్త మహనీయులు మహాత్మా జ్యోతి బాపులే కాగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మహిళల అభ్యున్నతి కోసం వారిలో అక్షరాస్యతకై ఉద్యమించిన మహనీయురాలు అమ్మ సావిత్రి బాయి బాపులే అని కొనియాడారుఈ ఇరువురు నేటి ఆధునిక సమాజానికి ఆదర్శ ప్రాయులు అని శ్లాఘించారు.ప్రజా క్షేత్రంలో ఉన్న వారు, వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..

## సీహెచ్‌సీలో డీసీహెచ్ఎస్ తనిఖీ

**ఏబీడీఎం, ఎఫ్ఆర్ఎస్ హాజరుపై ప్రత్యేక సమీక్ష**



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) లో శుక్రవారం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ నరేంద్ర సింగ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సీహెచ్‌సీలోని అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించిన ఆయన, వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో నమోదులు, రోగుల సేవల విధానం, మందుల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలిస్తూ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, రోగులకు సమయానికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) అమలు తీరును, డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు ప్రక్రియను సమీక్షించారు. అలాగే ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలు, సిబ్బంది హాజరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు అనుగుణంగా కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. తనిఖీ అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశమై, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ నరేంద్ర సింగ్ సూచించారు.

## “దీన్ దయాల్ స్పర్శ యోజన” విజేతలకు స్కాలర్ షిప్పులు, మెరిట్ సర్టిఫికెట్స్

**డివిజనల్ సూపరింటెండెంట్ -- కే శ్రీనివాస్**



ప్రజాస్వామ్యం /గజపతినగరం, (విజయనగరం) :
స్థానిక విజయనగరం హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు గత సంవత్సరం అక్టోబర్ 12వ తేదీన నిర్వహించిన దీన్ దయాల్ స్పర్శ యోజన ఫిలాట్లీ ప్రతిభా పరీక్ష నందు విజయం సాధించిన విద్యార్థులకు గురువారం పోస్టల్ సూపరిండెంట్ కే.శ్రీనివాస్ స్కాలర్షిప్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిభ పరీక్ష నందు విజయం సాధించిన విద్యార్థులకు 6000/- నగదు బహుమతి( నెలకు 500 రూపాయల చొప్పున) ,మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులలో చిన్న వయస్సు నుంచే ఫిలాట్లీ (స్టాంపుల సేకరణ) అనే అభిరుచిని ప్రోత్సహించడం దీన్ దయాల్ స్పర్శ యోజన ముఖ్య ఉద్దేశం అని సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. తపాలా శాఖ ద్వారా 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ విజయవాడకు కేటాయించిన మొత్తం 40 స్కాలర్ షిప్ లలో విజయనగరం డివిజన్ కి 21 స్కాలర్షిప్పు రావడం గర్వకారణం అని సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు . ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రతి తరగతికి, పది స్కాలర్ షిప్పుల చొప్పున సర్కిల్లో స్కాలర్షిప్పు కేటాయించడం జరిగిందని సూపరింటెండెంట్ శ్రీనివాస్ విలేకరులకు తెలియజేశారు . ఈ కార్యక్రమం ద్వారా విద్యాభ్యాస సమయంలో పిల్లలలో ఏర్పడే మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చునని కే శ్రీనివాస్ అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిండెంట్ జీ.వి రామారావు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చెత్త సేకరణ ఆటోలను ప్రారంభించిన గంటా



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్రలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ గ్రామాల్లో చెత్త సేకరణకు ఉద్దేశించిన ఎలక్ట్రికల్ ఆటోలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు కేటాయించిన ఈ- సైకిళ్లు, పుష్ కార్టులు, డస్ట్ బిన్ లు, ట్రై సైకిల్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ నరసింహారావు, వి.నగేష్, వైస్ ఎంపీడీఓలు కె.రమేష్ నాయుడు, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాజా ఆసుపత్రిలో
## ఉచిత కంటి వైద్య శిబిరం




తగరపువలస, ప్రజాస్వామ్యం రాజా హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. బండారు వెంకటేష్ మరియు బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల వారి ఫాన్స్ ఆర్థిక సహాయంతో వెంపాడ శ్రీనివాసరెడ్డి సహకారంతోశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజా హాస్పిటల్ పక్కన, ఆదర్శనగర్ బైపాస్ రోడ్ లో ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ వైద్య శిభిరం లో 110 మంది పరీక్షలు నిర్వహించగా 40 మందికి కంటి ఆపరేషన్ లు మరియు 30 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి, శంకర్ ఫౌండేషన్ వైద్యులు ప్రవళిక, ఆదిత్య, గిరిజా, క్యాంపు కో ఆర్డినేటర్ వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతంలో డా. నీలిమకు ఘన సత్కారం

**-- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ‘కలరిపయట్టు’ వీడియో**



విజయనగరం: (ప్రజాస్వామ్యం) ఐక్యరాజ్యసమితికి చెందిన వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ ( డబ్ల్యూ. ఐ.పి.ఓ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ‘వరల్డ్ ఐపీ డే 2026’ అంతర్జాతీయ వీడియో పోటీలో భారతదేశానికి చెందిన డా. నీలిమ రూపొందించిన ‘కలరిపయట్టు’ వీడియో టాప్-20లో స్థానం సంపాదించిందిప్రపంచవ్యాప్తంగా 43 దేశాల నుంచి మొత్తం 182 వీడియోలు పోటీలో పాల్గొనగా, భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక వీడియోగా ఇది నిలవడం విశేషం. భారతదేశపు ప్రాచీన యుద్ధకళ ‘కలరిపయట్టు’ను మేధో సంపత్తి హక్కుల )ద్వారా ఎలా పరిరక్షించుకోవచ్చో ఈవీడియోలో ఆమె ప్రతిపాదించారుఈ విశిష్ట సాధనను గుర్తిస్తూ సీతం యాజమాన్యం డా. నీలిమను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు ఆమె ప్రతిభను కొనియాడి, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి గౌరవం తీసుకువచ్చినందుకు ఆమెను అభినందించారుడాక్టర్ నీలిమను జేఎన్టీయూ గురజాడ విజయనగరం ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్. కె.ప్రసాద్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి అభినందించారుఇదిలా ఉండగా, ఈ పోటీలో తుది



విజేతను ప్రజల ఓటింగ్ ద్వారా నిర్ణయించనున్నారు. ప్రతి ఒక్కరూ గరిష్టంగా ఐదు ఓట్లు వేయవచ్చు. ఓటింగ్‌కు ఏప్రిల్ 19 వరకు గడువు ఉండగా, భారతదేశానికి విజయాన్ని సాధించేందుకు ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

### 13 న సంతపేట షాపు లకు బహిరంగ వేలం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జీవిఎంసీ 2 వ వార్డు తగరపువలస పరిధి సంతపేటలోని వాణిజ్య సముదాయం లో గల 4 షాపుల నిర్వహణకు జోనల్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 13 వ తేదీ న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జీవీఎంసి భీమిలి జోన్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేసారు. జీవీఎంసి కార్యాలయం ఉత్తర్వుల మేరకు 3 సంవత్సరాల కాల పరిమితికి నిర్వహించనున్న వేలం పాటలో ఆశక్తి గల వారు 13 వ తేదీ సోమవారం గంటల కు జోనల్ కమి షనర్ కార్యాలయం లో హాజరు కావాలని మిగతా వివరాలకు జోనల్ కార్యాలయం ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర మంత్రి - కొండపల్లి శ్రీనివాస్ --- రూ.కోటి,15 లక్షలతో నిర్మించిన రహదారులు ప్రారంభం

ప్రజాస్వామ్యం/ గజపతినగరం : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం గజపతినగరం మండలం లోగిస గ్రామంలో 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా రూ. కోటి 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రహదారులను ఆయన ప్రారంభించారు. ముందుగా ఆయన మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయున్ని ఆదర్శంగా తీసుకొని, అతని ఆశయ సాధనకు కృషి చేయాలని పిలునిచ్చారులోగిస గ్రామానికి విచ్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారుగత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా విస్మరించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యంగా గడచిన రెండు సంవత్సరాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తూ, ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. ?గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు, ప్రతి పౌరుడు నైతిక బాధ్యత వహించాలని ఆయన కోరారు. ?పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే అనారోగ్యాల నుండి రక్షణ పొందుతామని తెలిపారు. ?ఇంటి ముందు బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవడం వంటి చిన్న జాగ్రత్తలు దోమలు, ఈగల నివారణకు తోడ్పడతాయని సూచించారు.గ్రామాల్లో కేవలం రోడ్లే కాకుండా, ఎస్.డబ్ల్యు.పి.సి సెంటర్లు, స్మశాన వాటికల నిర్మాణం వంటి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. రైతులకు మేలు చేకూర్చేలా ఈ ఏడాది 'జలధార' అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీని ద్వారా గ్రామాల్లోని చెరువుల పూడికతీత పనులు చేపట్టి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?ప్రభుత్వం అందిస్తున్న ఈ అభివృద్ధి ఫలాలను గ్రామస్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మెన్ గోపాలరాజు, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్ , జి .గోవింద, ఆర్ .అరుణ ,పలువురు కూటమి పార్టీల నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.







## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**-చిత్రపటానికి నివాళులు**

**అర్పించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



కూకట్ పల్లి ప్రజాస్వామ్యం ఏప్రిల్ 10: భారత ప్రథమ సమాజికతత్వవేత్త, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. సమాజంలో సమానత్వం తీసుకురావడానికి చదువు ఒకటే మార్గం అని నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే. దేశంలో అక్షరాస్యతను పెంచేందుకు తన భార్యకు అక్షరాలు నేర్పించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కులపై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అందరికీ విద్య అందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాండు గౌడ్, గోపాల్, గుడ్ల శ్రీనివాస్, అగ్రవాసు, వాసుదేవరావు, లింగం, సుధాకర్, మజర్, రవీందర్, రాజుగౌడ్, పద్మయ్య, గంధం సుమన్, గంధం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పోస్టర్ ఆవిష్కరించిన గంటా




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన 8 వ పోషణ పక్వాడ ప్రచార పోస్టర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మధురవాడ జోనల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 వరకు కొనసాగే పోషణ పక్వాడ కార్యక్రమంలో సమాజంలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంచాలని, పిల్లల ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విషయంలో పురుషుల భాగస్వామ్య ఆవశ్యకతను ప్రచారం చేయాలని సూచించారు. తల్లి, బిడ్డ పోషణ.. సంరక్షణతో పాటు పిల్లల సెల్ ఫోన్, టీవీలు చూసే స్క్రీన్ టైం తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జలధార - జలహారతి కార్యక్రమంపై
## కలెక్టర్ ను కలసిన జియోసైన్సెస్ హెడ్



ప్రజాస్వామ్యం / విజయనగరం: జిల్లాలో అమలవుతున్న జలధార -- జలహారతి వంద రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ను కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ (ఏపీ ఎస్ ఎస్ సి) జియోసైన్సెస్ విభాగాధిపతి ఎ మరియరాజు మర్యాద పూర్వకంగా కలిశారఈ సందర్భంగా జిల్లాలో భూగర్భ జలాల పెరుగుదల కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై సవివరంగా చర్చించారు. ట్యాంకుల ప్రస్తుత స్థితి, కొత్తగా ఏర్పాటు చేయవలసిన చెక్‌డ్యామ్‌లు, నీటి వనరుల అభివృద్ధి చర్యలపై ఏపీ ఎస్ ఏ సి అందిస్తున్న సాంకేతిక సహకారం గురించి మరియరాజు కలెక్టర్‌కు వివరించారఉపగ్రహ చిత్రాలు, జీఐఎస్ ఆధారిత మ్యాప్స్ ద్వారా గ్రామ, మండల స్థాయిలో చేపట్టాల్సిన పనులను ఖచ్చితంగా గుర్తించి సంబంధిత శాఖలకు అందిస్తామని, అదేవిధంగా క్షేత్ర స్థాయిలో శాస్త్రవేత్తలు పర్యటిస్తూ ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, డ్వామా శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణను చేపడతామని పేర్కొన్నారఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు, భూగర్భ జలాల పెరుగుదలకు ఈ కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. ాాాాాజ అందిస్తున్న సాంకేతిక సహకారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని, శాఖల సమన్వయంతో లక్ష్యాలను సమయానికి సాధించాలని అధికారులను ఆదేశించారజిల్లాలో ప్రతి చెరువు, కాలువ, నీటి వనరును సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# తుమ్మికాపల్లి గ్రామంలో పోషణ పక్వాడ

ప్రజాస్వామ్యం / గజపతినగరం: మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ పోషణ మాసోత్సవాలు ) కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.రాజేశ్వరి ఆదేశాల మేరకు సూపర్వైజర్ టి.జానకి పర్యవేక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిణి, జయలక్ష్మి, సుజాత,చంద్రావతి,జానకి,జయ కలిసి పోషకాహార విశిష్టతను అంగన్వాడీ కేంద్రంలో వివరించారు.ఏప్రిల్ 09 నుంచి ఏప్రిల్ 23 వరకు జరగనున్న పోషణ పక్వాడ లో జీవితపు మొదటి ఆరు సంవత్సరాలలో పిల్లల మెదడును పూర్తిస్థాయి లో అభివృద్ధి చేయడం అనే అంశం పై గర్భిణీలు,బాలింతలకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నపిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పై సమాజంలో అవగాహన



కల్పించడమే పోషణ పక్వాడ ముఖ్య ఉద్దేశం అని అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త రమణమ్మ ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి: సిపిఎం



ప్రజాస్వామ్యం/పాచిపెంట ఏప్రిల్ 11:గిరిజనులకి అడవుల మీద పూర్తి హక్కులు కల్పించాలి అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాలు చొప్పున పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ పాచిపెంట మండలం మోదుగ పంచాయతీ పరిధిలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వెలగ పొట్టయ్య సూకురు లక్ష్మణరావు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు అటవీ భూములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వెలగ పొట్టయ్య,సూకురు లక్ష్మణరావు మాట్లాడుతూ అటవీ పట్టాలు పూర్తిస్థాయిలో మంజూరు చేయడం లేదని ఇచ్చిన కొద్దిమందికే 5 ఎకరాలు సాగు చేస్తే ఎకరం , 20 సెంట్లు అలా సాగు చేస్తున్న పూర్తి పద్ధతిలో పట్టాలు మంజూరు చేయకపోవడం ఇబ్బందిగా ఉంది. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.అడవుల్లో అటవీ ఉత్పత్తులను సేకరిస్తూ అడవులను రక్షిస్తున్న మా గిరిజనులకు హక్కులు పూర్తిగా లేకుండా చేయడం సరైనది కాదని అన్నారు.పట్టాలు అందరికీ మంజూరు చేసి సక్రమంగా చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నేత కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూపోరాడి సాధించుకున్నటువంటి చట్టాలు అటవీ హక్కుల చట్టం ఉపాధి హామీ చట్టం సమాచార హక్కుల చట్టం విద్యా హక్కుల చట్టం ఈ చట్టాలన్నీ ఎర్రజెండా నాయకత్వంలో వామపక్ష పార్టీలు పోరాటాలు, ప్రజా పోరాటాలు విజయం తప్ప ఎవరు దయా దక్షిణ్యాల మీద రాలేదని అటువంటి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నటువంటి అటవీ హక్కుల చట్టం 2005 సంవత్సరం ఎర్రజెండా నాయకత్వంలో సాధించుకోవడం జరిగిందని ఆ చట్టంలో ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాలు చొప్పున పట్టాలు మంజూరు చేయాలని నిబంధన ఉన్న దాన్ని ఇప్పుడు ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తూ గిరిజనులకు హక్కులు లేకుండా ఫారెస్ట్ అధికారులుకు సర్వ హక్కులు కల్పిస్తూ గిరిజనులకు ద్రోహం చేసే విధానాలను చేస్తున్నారని అన్నారు .కార్పొరేటర్ సేవలకు మునిగిపోయిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనులకు ద్రోహం చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని చట్టాలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించాలని అందులో భాగంగా అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీరి చేయకుండా గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఆదివాసి గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో చట్టాలను నిర్వీరించేస్తే పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు వెలగ పండయ్య, సేబి లచ్చయ్య, సూకురు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వెలగ పొట్టయ్య సూకురు లక్ష్మణరావు ఆధ్వర్యంలో మోదుగ వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నేత కోరాడ ఈశ్వరరావు.

## జిల్లాలో నీటి వనరుల పునరుద్ధరణకు పకడ్బందీ ప్రణాళికలు చేపట్టాలి

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, జిల్లాలో భూగర్భ జల మట్టాలను పెంచడం,నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా జలధార - జలహారతి కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ాాాాాజ బృందానికి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన ప్రాజెక్ట్ జలధార - జల హారతి 100 రోజుల కార్యక్రమంపై ాాాాాజ (ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్) బృందం శుక్రవారం కలెక్టర్ ఛాంబరులో కలిసింది. ఈ సందర్భంగా మిషన్-మోడ్, కాలపరిమితితో కూడిన విధానం ద్వారా నీటి వనరుల నిర్వహణను బలోపేతం చేయడం, జలాశయాలను, చెరువులను పునరుజ్జీవింపజేయడం దీని లక్ష్యమని ాాాాాజ జిల్లా సమన్వయ అధికారి కె.శ్రీనివాసు కలెక్టర్ కు వివరించారు. వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధి మరియు దీర్ఘకాలిక స్థితిస్థాపకతకు మద్దతుగా, సుస్థిరమైన మరియు సమీకృత పద్ధతుల ద్వారా జలాశయాలను పునరుద్ధరించడం, భూగర్భ జలాలు పెంచడం మరియు నీటి లభ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుందని అన్నారు. ఈ బృందం 9 నుంచి జిల్లాలో క్షేత్ర పర్యటనను ప్రారంభిస్తుందని, సమర్థవంతమైన ప్రణాళిక, అమలు కోసం శాటిలైట్ రిమోట్



సెన్సింగ్ డేటా, +×ా-ఆధారిత థీమాటిక్ మ్యాప్‌లు, నీటి వనరుల మ్యాప్‌లు (బేసిన్‌లు, సబ్-బేసిన్‌లు, డ్రైనేజీ మరియు నీటి వనరులు) మరియు సంబంధిత జియోస్పేషియల్ మౌలిక సదుపాయాలతో సహా ాాాాాజ వనరులను ప్రదర్శించడం మరియు ఉపయోగించడం ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన కలెక్టర్ కు వివరించారు.

## పుస్తక పఠనమే సామాజిక మార్పుకు పునాది

**అణగారిన వర్గాల ఆశాజ్యోతికి ఘన నివాళి**

**జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 11: ?పుస్తక పఠనమే సామాజిక మార్పుకు పునాది, మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మార్పు సాధ్యం అని జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత అన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు మరియు రచనలను చదవడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సదస్సులో ఆయన చేసిన సామాజిక కృషిని, పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారసతీసహగమనం వంటి దురాచారాలపై పోరాటజ్యోతిరావు పూలే కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆ రోజుల్లో ఉన్న సతీసహగమనం వంటి దారుణమైన సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని వక్తలు గుర్తుచేశారు. భర్త చనిపోతే భార్యను కూడా బలవంతంగా చితిపై పడవేసే ఆ కాలపు దారుణ పరిస్థితులను నేటి తరానికి వివరిస్తూ, అటువంటి విపత్కర పరిస్థితుల నుండి సమాజాన్ని మార్చడానికి పూలే దంపతులు ఎంతో కృషి చేశారని కొనియాడారుసమాజం వెలివేసిన వర్గాల కోసం, వితంతువుల కోసం మరియు అణగారిన పిల్లల కోసం పూలే దంపతులు పాఠశాలలను స్థాపించారని తెలిపారు. సావిత్రీబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి, ఆమె ద్వారా మరికొందరికి విద్యను అందించిన పూలే ఆలోచనా విధానం అద్భుతమని పేర్కొన్నారు. సమాజం ఒక సమానత్వ దిశగా వెళుందంటే అది కేవలం చదువు వల్లే సాధ్యమని వారు స్పష్టం చేశారు.? నేటి తరం పిల్లల్లో కేవలం పాఠ్యపుస్తకాలు చదివి పాస్ అవ్వడమే లక్ష్యంగా ఉందని, కానీ గొప్ప రచనలను చదివే అలవాటు తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు."పరీక్షల కోసం చదవడం వేరు, జీవితం కోసం చదవడం వేరు" అని పేర్కొంటూ, పిల్లల్లో చిన్నప్పటి నుంచే కథల పుస్తకాలు మరియు గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదివే అలవాటును తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.?గాంధీజీ ఆత్మకథ వంటి పుస్తకాలు చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సూచించారుజ్యోతిరావు పూలే స్వయంగా విలియం జోన్స్ వంటి గొప్ప రచయితల పుస్తకాలు చదివిన తర్వాతే సామాజిక ఉద్యమాల వైపు ప్రభావితులయ్యారని వక్తలు వివరించారు. మనం ఏ రంగంలో ఉన్నా---వ్యాపారం, రాజకీయాలు లేదా మరేదైనా---ఆ రంగంలో విజయం సాధించిన వారి అనుభవాలను పుస్తకాల రూపంలో చదవడం వల్ల జీవితంలో తప్పులను సరిదిద్దుకుని ముందుకు వెళ్లవచ్చని సందేశాన్నిచ్చారు.కార్యక్రమంలో బి.సి వెల్ఫేర్ అధికారి అప్పన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, కోప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, నాగవంశం డైరెక్టర్ హనుమంతు శంకర రావు, కలెక్టరేట్ సూపరేంటెండెంట్ శ్రీరామమూర్తి, బి.సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. తిరుపతి రావు, కలెక్టరేట్ ఎ.ఓ చిన్నా రావు తదితరులు ఉన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022